క్లుప్తంగా

పాలిసెట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

● కోఆర్డినేటర్ ఎ.గోపి

టెక్కలి: ఈ నెల 27వ తేదీన జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు కోఆర్డినేటర్ ఎ.గోపి తెలిపారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో పాలిసెట్ పరీక్షలకు సంబంధించి సూపరింటెండెంట్, జాయింట్ సూపరింటెండెంట్, పరిశీలకులు, రూట్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతోందన్నారు. టెక్కలిలో 16 కేంద్రాల్లో 4,812 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉందన్నారు. సమావేశంలో ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టెక్కలి రూరల్: స్థానిక జగతిమెట్ట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. టెక్కలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసన్నపేటకు చెందిన గొలివి నాగసాయికుమార్ ద్విచక్ర వాహనంపై టెక్కలి నుంచి తన గ్రామం వైపు వెళ్తుండగా.. అతనికి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన మహిళ ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ఇన్‌చార్జి కార్యదర్శి నియామకం

టెక్కలి రూరల్: టెక్కలి మేజర్ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా ఎ.కూర్మారావు నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కె.వి జయలక్ష్మి గురువారం ఒక ప్రకటన తెలియజేశారు. గతంలో పని చేసిన విస్తరణ అధికారి కె.మల్లేశ్వరరావుని టెక్కలి పంచాయతీ కార్యదర్శిగా నియమించారు. అయితే ఇటీవల ఎన్నికల నేపథ్యంలో అయనను నరసన్నపేట నియోజకవర్గం వీడియో సర్వైలెన్ టీమ్‌లో నియమించారు. దీంతో ఆయనకు టెక్కలి కార్యదర్శి విధులకు ఆటంకం కలుగుతుంది. నిర్ణీత సమయంలో వివిధ నివేదికలు సమర్పించలేకపోతున్నారు. దీంతో తాత్కాలికంగా మేఘవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కూర్మారావుని నియమిస్తున్నట్లు వెల్లడించారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

నరసన్నపేట: స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పోలీస్ అబ్జర్వర్ ప్రధాన్ గురువారం పరిశీలించారు. ఈవీఎంలు ఎన్ని రూమ్‌ల్లో ఉంచారు, పార్లమెంట్‌కు, అసెంబ్లీకి వేర్వేరుగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు భద్రత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భద్రతలో చిన్నపొరపాటు కూడా జరగకూడదని స్థానిక పోలీసు అధికారులకు ఆదేశించారు. నరసన్నపేట ఎస్‌ఐ అశోక్‌బాబుకు పలు సూచనలు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో శాంతిభద్రత రక్షణకు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

8 మంది వలంటీర్లు రాజీనామా

కోటబొమ్మాళి: నీలంపేట సచివాలయం పరిధిలో పనిచేసిన ఎనిమిది మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి శాంతికుమారికి అందజేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

టెక్కలి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎన్నికల కమిషన్ నియమించిన సాధారణ పరిశీలకుడు సందీప్‌కుమార్ అన్నారు. గురువారం టెక్కలి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ మర్యాద పూర్వకంగా సందీప్‌కుమార్‌ను ఆహ్వానించారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం, పాతపట్నం నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకునిగా ఈయన వ్యవహరించనున్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రిని పరిశీలించారు.

హోమ్ ఓటింగ్‌కు 12 మంది ఎంపిక

సారవకోట: ఎన్నికల సంఘం సూచన మేరకు 12 మందికి హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్లు తహసీల్దార్ భాగ్యవతి గురువారం తెలిపారు. 85 ఏళ్లు దాటిన వారికి, దివ్యాంగులకు ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు వేసుకునే అవకాశం కల్పించింది. దీని కోసం చేపట్టిన సర్వేలో తొమ్మిమి మంది 85 సంవత్సరాలు నిండిన వారు, ముగ్గురు దివ్యాంగులకు ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. మండలంలోని 64 పోలింగ్ కేంద్రాలలో 18 సెంటర్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు.

ఆర్వో కార్యాలయం సందర్శన

నరసన్నపేట: స్థానిక ఆర్‌ఓ కార్యాలయాన్ని జనరల్ పరిశీలకులు శేఖర్ విద్యార్థి గురువారం సాయంత్రం సందర్శించారు. ఎన్నికల విభాగంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావును అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ఇస్తున్న ఖర్చులపై నిశితంగా పరిశీలన చేయాలని, కోడ్ ఉల్లంఘనపై దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఉపాధిహామీ పథకం ఫీల్డుఅసిస్టెంటు చౌదరి సునీతపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోటబొమ్మాళి సర్పంచ్ కాల్ల సంజీవరావు కోరారు. ఈ మేరకు పలువురు వేతనదారులు మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజకు గురువారం ఫిర్యాదు చేశారు.

జనసంద్రమైన నరసన్నపేట



కృష్ణదాస్ నామినేషన్‌కు హాజరైన జనసందోహం

● అట్టహాసంగా కృష్ణదాస్ నామినేషన్
● నాలుగు మండలాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు

నరసన్నపేట/ పోలాకి/ జలుమూరు: నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాస్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులతో నరసన్నపేట పట్టణం దద్దర్లింది. గతంలో ఎన్నడూ లేనంతగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు జై జగన్, జై కృష్ణదాస్ అంటూ చేసిన నినాదాలతో మారుమోగింది. మండుటెండనూ సైతమూ లెక్క చేయకుండా తమ అభిమాన నాయకుడు కృష్ణదాస్ నామినేషన్ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారు. ఉదయం ఎనిమిది గంటల నుంచే నియోజకవర్గ కేంద్రానికి వచ్చే రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్ర వాహనాలపై మహిళలు, వృద్ధులు సైతం తమ మద్దతు ప్రకటించేందుకు తరలివచ్చారు. కోలాటం డాన్స్‌లు, తప్పెటగుళ్లు, తీన్‌మార్ డప్పులు, డీజే డాన్స్‌లు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళలు, యువకులు 'జెండలు జతకట్టడమే మీ అజెండా..జనం గుండెలో గుడి కట్టడమే జగన్ అజెండా' పాటకు డాన్స్‌చేసి సందడి చేశారు. వారికి నాయకులు సైతం స్టెప్పులతో అనుచరిస్తూ ఉత్సాహపరిచారు. కాలేజీ రోడ్డు వద్ద అభిమానులు గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణదాస్, ఎంపీ అభ్యర్థి పేరడా తిలక్‌ను సత్కరించారు.



కృష్ణదాస్, తిలక్‌లకు గజమాల వేస్తున్న అభిమానులు



పైడితల్లి ఆలయం వద్ద పూజలు చేస్తున్న కృష్ణదాస్, పేరాడ తిలక్



సందడి చేస్తున్న యువత

ర్యాలీగా వచ్చిన కృష్ణదాస్

స్వగ్రామం మబగాం నుంచి ధర్మాన కృష్ణదాస్ తన కుటుంబసభ్యులతో కలిసి భారీ ర్యాలీగా నరసన్నపేటకు గురువారం ఉదయం పది గంటల సమయంలో చేరుకున్నారు. మబగాంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ర్యాలీ ప్రారంభించారు. మాకివలస, దేవాది, కోమర్తి, గుండవల్లిపేట, సత్యవరం కూడలి మీదుగా పైడితల్లి ఆలయం వద్దకు కార్లతో కాన్వాయ్‌గా వచ్చారు. దారి పొడుగునా అన్ని గ్రామాల వద్ద కృష్ణదాస్‌కు ప్రజలు హారతులు పట్టి దీవించారు. పైడితల్లి ఆలయం వద్ద పూజలు చేశారు. అక్కడి నుంచి పెద్దపేట కూడలి, ఆర్టీసీ కాంప్లెక్స్, కొత్త బస్టాండ్, కాలేజీ రోడ్డు, వైఎస్సార్ కూడలి, కంబకాయ రోడ్ మీదుగా పల్లిపేట కూడలి వరకూ ర్యాలీ కొనసాగింది. అనంతరం నిబంధనల ప్రకారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ధర్మాన కృష్ణదాస్ చేరుకుని తన నామినేషన్ ఫారాలను ఆర్వో రామ్మోహనరావుకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రీకాకుళం పార్లమెంటు అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ధర్మాన రామదాస్, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య, పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ధర్మాన రామలింగన్నాయుడు, కృష్ణదాస్ కోడళ్లు శ్రావణి, గ్రీష్మ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ రాజాపు హైమావతి, నరసన్నపేట జలుమూరు, పోలాకి ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, ముద్దాడ దమయంతి, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ జిల్లా చైర్మన్ జి.వి.వి.గణేష్‌నాయుడు, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ఎం.బైరాగినాయుడు, పార్టీ నాయకులు వరుదు వంశీక్రిష్ణ, నక్క తులసీదాస్, చింతు రామారావు, ధర్మాన లక్ష్మణదాస్, కేసీహెచ్‌బీ గుప్త, చీపురు కృష్ణమూర్తి, బూరల్లి శంకర్, పొట్నూరు సాయిప్రసాద్, సురంగి నర్సింగరావు, కణితి కృష్ణారావు, ధర్మాన జగన్, కణుసు సీతారాం పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే

● ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట/పోలాకి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కచ్చితంగా వైఎస్సార్‌సీపీ విజయసాధిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. జిల్లాలో శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలను గెలిచి తీరుతామని అన్నారు. జిల్లా ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారని.. దీనికి నిదర్శనం బుధవారం టెక్కలిలో జరిగిన మేముసిద్ధం ముగింపు సభే ఉదాహరణ అని అన్నారు. నరసన్నపేట రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు తనదే అత్యధిక మెజార్టీ కాగా మళ్లీ ఆ మెజార్టీ రికార్డును తానే అధిగమిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల తరువాత టీడీపీ భూస్థాపితం అవుతోందన్నారు. జనసేనకు అడ్రాసులు కూడా ఉండదన్నారు. క్రిష్ణదాస్‌తో పాటు నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లినవారిలో పార్టీ నియోజకవర్గ సలహాదారు బుర్రా ఆదినారాయణశాస్త్రి, ధర్మాన రాందాస్, ధర్మాన పద్మప్రియ, ధర్మాన రామలింగంనాయుడు, కరిమి రాజేశ్వరరావు ఉన్నారు.

నామినేషన్‌కు తరలివచ్చిన వారికి కృతజ్ఞతలు



ధర్మాన క్రిష్ణచైతన్య

పోలాకి: మండుటెండను సైతం లెక్కచేయకుండా నరసన్నపేట పట్టణంలో గురువారం జరిగిన ధర్మాన కృష్ణదాస్ నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేసినందుకు కార్యకర్తలు, అభిమానులకు వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన క్రిష్ణచైతన్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మే 13వ తేదీ వరకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మబగాం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు, సీఎం జగన్ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఆశీస్సులు ఉన్నంతకాలం విపక్షాల పప్పులుడకవని నామినేషన్ ర్యాలీతో తేలిపోయిందని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులిద్దరూ బలమైన బీసీ సామాజికవర్గాలకు చెందిన వారు కావటంతో బీసీలకు వెన్నుదన్నుగా నిలబడతారని తాము బలంగా విశ్వసిస్తున్నామన్నారు.

కృష్ణదాస్ నామినేషన్‌కు తరలిన జనం



గోవర్ధనపురం పంచాయతీ నుంచి బయల్దేరిన అభిమానులు

సారవకోట: నరసన్నపేట నియోజకవర్గ కేంద్రంలో గురువారం జరిగిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ నామినేషన్ ప్రక్రియకు సారవకోట నుంచి జనం భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి వాహనాలలో నరసన్నపేట వెళ్లారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన వాహనాలతో జాతీయ రహదారి 326ఏ నిండి పోయింది.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

కోటబొమ్మాళి: ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులను ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ కోరారు. కోటబొమ్మాళి మండలంలోని జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, 20 పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ల విజయానికి కృషి చేయాలని కోరారు. కొత్తపల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, గంగరాంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జియ్యన్నపేటలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, కోటబొమ్మాళి, కొత్తపేటలలో వైస్ ఎంపీపీలు భోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, జర్జంగిలో పార్టీ సీనియర్ నాయకుడు అన్నెపు రామారావు, మహసాహెబ్‌పేటలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు తదితరులను రమేష్ కలిశారు. మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, మూల మోహన్ ఉన్నారు.



జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణారావుతో పేరాడ రమేష్, నాయకులు

క్షతగాత్రులకు తిలక్ పరామర్శ

టెక్కలి: కోటబొమ్మాళి మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మద్దిల మల్లేష్, దువ్వారపు అప్పన్న ఓ ప్రమాదంలో గాయపడ్డారు. వీరు టెక్కలిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాకుళం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్ క్షతగాత్రులను గురువారం పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని తిలక్ వైద్యులను కోరారు. గాయపడిన వారికి పార్టీ తరఫున అండగా ఉంటామని తిలక్ భరోసా ఇచ్చారు. ఆయన వెంట కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర్‌రాజు, పలువురు నాయకులు ఉన్నారు. అలాగే పీఏసీఎస్ చైర్‌పర్సన్ బి.మురళి, ఏఎంసీ వైస్ చైర్మన్ బి.వెంకటరమణ, మండల నాయకులు రోణంకి ఉమా మల్లయ్య, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగు, పేడాడ వెంకట్రావు తదితరులు కూడా బాధితులను పరామర్శించారు.



కార్యకర్తలను పరామర్శిస్తున్న పేరాడ తిలక్ తదితరులు

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి: మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ కె.కొత్తూరు పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. మలేరియా వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే మలేరియా లక్షణాలు ఉన్న వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

నిర్భయంగా ఓటు వేయండి

● సబ్ కలెక్టర్ నూరుర్ కమర్

నందిగాం: ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరూర్ కమార్ అన్నారు. నరేంద్రపురంలో గురువారం పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. ఓటు కలిగిన ప్రతిఒక్కరూ తన ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు వేయాలని.. అందుకు తగిన ఏర్పాట్లు సిబ్బంది చేస్తున్నారన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి అల్లర్లు, గొడవలకు ప్రేరేపించేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి, టెక్కలి రూరల్ సీఐ సూర్యచంద్రమౌళి, నందిగాం ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ, ఎంపీడీవో శివప్రసాద్, ఆర్ఐ కిరణ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



ఓటుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవధాన్యాల సాగుతో నేలకు పోషకాలు

సారవకోట: నవధాన్యాల సాగుతో నేలకు పోషకాలు సమృద్ధిగా అందుతాయని సేంద్రియ వ్యవసాయ అడిషనల్ డీపీఎం ధనుంజయ్ అన్నారు. మండలంలోని బొంతు యూనిట్ పరిధిలో నవధాన్యాల సాగుపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలకరి వర్షాలు ప్రారంభమైనప్పుడు నవ ధాన్యాలను సాగు చేసుకోవాలని, 45 రోజులలో ఆ పంటను కోసి నీటిలో పూర్తిగా మురగనివ్వాలన్నారు. దాని వలన నేలలో ఉండే పోషకాలు సమృద్ధిగా పెరిగి వరి పంటకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. యూనిట్ మాస్టర్ ట్రైనీ టీవీ రమణ, యూనిట్ ఇన్‌చార్జి తారక రామారావు, ఐసీఆర్పీలు మోహిని, కామేశ్వరిలు న్నారు.



అవగాహన కల్పిస్తున్న సేంద్రియ వ్యవసాయ సిబ్బంది

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. సంక్షేమాన్ని కొనసాగిద్దాం

● ఎన్నికల ప్రచారంలో టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: రాష్ట్ర వ్యాప్తంగా అన్నివర్గాలకు సంక్షేమాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలంలోని పెద్దరోకళ్లపల్లి, పాతనౌపడ, తలగాం, తేలినీలాపురం, రావివలస గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌తో పాటు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు రాంపాత్రుని అనూషారెడ్డి, దల్లి సంధ్యారాణి రెడ్డి, కిల్లి సావిత్రి, పోలాకి లక్ష్మి, సర్లాన బాలకృష్ణ, పి.మోహన్‌రావు, వైస్ ఎంపీపీ పి.రమేష్, ఎం.కిషోర్, ఎంపీటీసీ సభ్యులు ఎస్.అప్పలరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు యోగేశ్వర్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, మురళీరెడ్డి, శంకర్, బి.డిల్లేశ్వరావు, వి.శ్రీధర్‌రెడ్డి, తులసీరావు, వెంకటేశ్వరావు, చిన్నా, గోపాలకృష్ణ, పూర్ణాచారి ఉన్నారు.



టెక్కలి: పాతనౌపడలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

ప్రచార పర్వం

సంతబొమ్మాళి మండలంలో జోరుగా ప్రచారం

సంతబొమ్మాళి: మండలంలో ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా చేస్తున్నారు. ఇజ్జువరం, రాజగోపాలపురం, వల్లపురం గ్రామాల్లో నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ బి.లావణ్య, ఎంపీటీసీ సభ్యుడు బి.సుధాకర్, నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకష్ణ, కె.సతీష్, వి.గోపాలకృష్ణ ఉన్నారు.



సంతబొమ్మాళి: ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి తదితరులు

మంచిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

కోటబొమ్మాళి: మంచిచేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, మండల విప్ బొడ్డు అప్పన్న కోరారు. రేగులపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, రెడ్డి లక్ష్మణ, సనపల కృష్ణమూర్తి, సింహాచలం, పూజారి సత్యం, ఏఎంసీ డైరెక్టర్ శాంతారావు ఉన్నారు.



కోటబొమ్మాళి: రేగులపాడులో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

తిలక్, దువ్వాడలను గెలిపించండి

నందిగాం: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లకు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. మండల కేంద్రమైన నందిగాంలో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాంతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలోని హర్షబడ పంచాయతీ గిరిజన గ్రామమైన పెద్దగురువూరులో కాపుతెంబూరు సర్పంచ్ పోలాకి మోహనరావు ఎన్నికల ప్రచారం చేసి తిలక్‌ను, శ్రీనివాస్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు కణితి నారాయణమూర్తి, చిన్ని జోగారావు, శంబాన దాలయ్య, మళ్ల సీతారాం, మడపాల తిరుపతిరావు, సాహుకారి శ్రీనివాసరావు, పద్ద బుల్లినాయుడు, కవిటి వీరన్న మహేష్, నందిగాం చిన్నబాబు ఉన్నారు.



నందిగాంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నరసన్నపేటలో 11 నామినేషన్లు దాఖలు

నరసన్నపేట: నామినేషన్లు ఘట్టం ముగిసింది. నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి 11 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు తెలిపారు. వీరిలో వైఎస్సార్‌కాంగ్రెస్, టీడీపీ తరపున ధర్మాన కృష్ణదాస్, బగ్గు రమణమూర్తిలు నాలుగేసి సెట్లు నామినేషన్లు వేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి నరసింహమూర్తి, బహుజన సమాజ్‌వాదీ పార్టీ నుంచి గోకర్ల సింహాచలం, వైఎస్సార్‌సీపీ నుంచి ధర్మాన కృష్ణ చైతన్య, టీడీపీ నుంచి బగ్గు సుగుణ, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాయ కామేశ్వరి, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి చీపురు రవి, పిరమిడ్ పార్టీ నుంచి మైలపల్లి జగదీష్‌లు నామినేషన్ వేశారు. వీరితో పాటు మరో ఇద్దరు ఇండిపెండెంట్లుగా నామినేషన్ వేసినట్టు నరసన్నపేట ఆర్వో రామ్మోహనరావు తెలిపారు.

నామినేషన్ పత్రాల పరిశీలనకు హాజరు కావాలి

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారంతో నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ ముగిసింది. టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీతో పాటు ఇతర పార్టీలకు చెందిన పది మంది అభ్యర్థులు 17 నామినేషన్లు దాఖలు చేశారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేయనున్నారు. నామినేషన్ పరిశీలనకు అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్‌తో పాటు నలుగురు హాజరు కావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ సూచించారు.

జోష్‌లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు

టెక్కలి: టెక్కలి సమీపంలోని అక్కవరం వద్ద బుధవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన 'మేమంతా సిద్ధం' ముగింపు సభ విజయవంతంతో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ ఏర్పడింది. సభకు నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో కూటమి పార్టీల నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్, నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ సభ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపింది. గడచిన 58 నెలల వైఎస్సార్‌సీపీ పాలనలో అన్నివర్గాలకు ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేరువయ్యాయి. దీంతో ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా సుమారు 40 ఏళ్ల టీడీపీ పాలనలో సాధ్యం కాని విధంగా టెక్కలి నియోజకవర్గంలో 4,361.91 కోట్ల రూపాయలతో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టును ఈ ప్రాంతానికి సీఎం వైఎస్ జగన్ అంకితం చేశారు. వీటితో పాటు సుమారు రూ. 1556 కోట్లతో సంక్షేమ పథకాలు, సుమారు రూ. ఆరు వేల కోట్ల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించారు. ఇటువంటి పాలనే తమకు అవసరమని భావిస్తున్న ప్రజలు మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయానికి సిద్ధంగా ఉన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో పెను మార్పులు తీసుకువచ్చే విధంగా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు.



మేమంతా సిద్ధం ముగింపు సభలో ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్, పక్కనే ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

నేటి నుంచి కృష్ణదాస్ మూడో విడత ప్రచారం

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే రెండు విడతల్లో ప్రచారం పూర్తి చేశారు. శుక్రవారం నుంచి మూడో విడత ప్రచారం చేపట్టనున్నారు. ఈమేరకు షెడ్యూల్‌ను పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య ప్రకటించారు. వచ్చే నెల ఆరో తేదీ వరకూ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టి ఏడో తేదీ నుంచి రోజుకో మండలంలో మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయించారు.

జాతరో.. జన జాతర

- అట్టహాసంగా పిరియా విజయ నామినేషన్
- జన సంద్రమైన ప్రధాన రహదారులు
- ఉత్సాహంతో ఉరకలేసిన మహిళలు, యువత



అశేష ప్రజానీకం సమక్షంలో అభివాదం చేస్తూ ర్యాలీ



శంకుల ప్రదర్శనలో ఎగురుతున్న వైఎస్సార్‌సీపీ జెండా



స్వగృహంలో నామినేషన్ పత్రాలతో పూజలు చేస్తున్న దృశ్యం

కంచిలి/ఇచ్ఛాపురం/ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ నామినేషన్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. నాలుగు మండలాలు, మున్సిపాలిటీ నుంచి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఆమెతో నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి కంచిలి మండలం అంపురం జంక్షన్ నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో కంచిలి, సోంపేట మండలాల ప్రజానీకం ఈ కార్యక్రమానికి అంపురం జంక్షన్ వద్దకు చేరుకోగా, అక్కడి నుంచి ప్రతీ కూడలిలో వేలాదిగా పార్టీ అభిమానులు, కార్యకర్తలు నామినేషన్ దాఖలు ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు సాగింది.

సంక్షేమ సారథికి పట్టం కడదాం

రాష్ట్రంలో సంక్షేమంతో పేదల బతుకుల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కడదామని పిరియా విజయ పిలుపునిచ్చారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొదట ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి ధనరాజ్ తులసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి ర్యాలీగా రోడ్ షో నిర్వహిస్తూ బస్టాండ్ కూడలి వరకు తరలివచ్చారు. రోడ్ షోలో శంకునృత్యం, డప్పు వాయిద్యాలు, మహిళలు, యువత ఉత్సాహంగా డాన్సులు వేయడంతో పట్టణంలో సందడి వాతావరణ నెలకొంది.

సమావేశానికి హాజరైన ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ మంచి జరిగితే నాకు ఓటు వేయండి అన్న ఏకైక సీఎం మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మాట్లాడుతూ.. సీఎం అందజేసిన సంక్షేమ పథకాలు కరోనా వంటి కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నాయన్నారు. మంచి చేసిన ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తాను 2021 నుంచి ప్రజల్లోనే ఉన్నానని, అందుకే జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యానని వెల్లడించారు. ప్రజలు తమ ఇంటి ఆడ బిడ్డలా తన విజయంలో భాగస్వాములవ్వాలని కోరారు.

తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కవిటి: వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిరియా విజయ గురువారం నామినేషన్ ప్రక్రియకు సంబంధించి భారీ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలో బల్లిపుట్టుగలోని తన నివాసంలో కుల దైవం వద్ద నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, పార్టీ నాయకుల సమక్షంలో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. తదుపరి నాలుగు మండలాల నాయకులు, ముఖ్య నేతలతో వేలాది మంది ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ చేపట్టారు. కొజ్జీరియా జంక్షన్ వద్దకు చేరుకునేసరికి సోంపేట, కంచిలి మండలాల నుంచి సైతం ఆయా మండలాల పార్టీ శ్రేణులు జత కలిశాయి. జై జగన్ అనే నినాదాలతో ర్యాలీ ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది.

దారులన్నీ ఇచ్ఛాపురం వైపే..

సోంపేట: నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ఇచ్ఛాపురం తరలివెళ్లారు. మండలంలోని బారువ, సోంపేట, తదితర 23 పంచాయతీల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలకు, గృహ సారథులు, కన్వీనర్లు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, రాష్ట్ర సీడాప్ కార్పొరేషన్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు లాభాల స్వర్ణమణి, ఉలాల భారతి దివ్య, ఎంపీపీలు బోర పుష్ప, నిమ్మన దాస్, పైల దేవదాస్, జెడ్పీటీసీలు ఉప్పాడ నారాయణమ్మ, తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, ముఖ్య నేతలు నర్తు నరేంద్ర, పిలక సంతు, కడియాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, పక్కనే ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్



ఇచ్ఛాపురం వెళ్తున్న సోంపేట వైఎస్సార్‌సీపీ నాయకులు



మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య ఆధ్వర్యంలో అభిమానుల ర్యాలీ

అప్పలరాజుకు బ్రహ్మరథం



ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మున్సిపాలిటీలో ముమ్మర ప్రచారం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్‌సీపీ పలాస అభ్యర్థి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలో ఉన్నటువంటి ప్రధానమైన కేటీ రోడ్డు, సంత మైదానం, బస్టాండ్ ఏరియా, నిత్యానందనగర్, డిగ్రీ కళాశాల రోడ్డు, మంకినమ్మ ఆలయ ప్రాంగణ వీధుల్లో మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం చేపట్టారు. ప్రజలు అడుగడుగునా హారతి తిలకాలతో స్వాగతం పలికారు. వార్డు కౌన్సిలర్, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్, కో–ఆప్షన్ సభ్యుడు సురేంద్ర నారాయణ త్యాడి, ఇన్‌చార్జిలు తూముల శ్రీనివాసరావు, నాయకురాలు రోణంకి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జంట పట్టణాల్లో ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ మల్లేశ్వరరావు తన స్వగృహానికి స్వాగతం పలికారు.



మంత్రి అప్పలరాజుకు స్వాగతం పలికిన వైద్యుడు డాక్టర్ మల్లేశ్వరరావు

నాటుసారా స్థావరాలపై దాడులు

కాశీబుగ్గ: మందస మండలంలో నాటుసారా తయారీ కేంద్రాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు గురువారం దాడులు చేశారు. సీఐ ఆర్ జైభీం ఆధ్వర్యంలో కొండలోగా పంచాయతీ ఇంద్రాడివీధి ప్రాంతంలో దాడులు చేయగా, తయారీకి సిద్ధంగా ఉన్న 1,800 లీటర్ల బెల్లం ఊటలతో పాటు 40 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ రామచంద్ర కుమార్, ఇంటెలిజెన్స్ సీఐ కూర్మారావు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు ఎన్నికల ప్రచారం నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర మంత్రి, పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచారం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మండలంలోని గరుడభద్ర, రాజాం, అనంతగిరి, ఉంద్రుకుడియా పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచార కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సత్తాచాటిన సాయిస్ఫూర్తి



తండ్రి మార్పు వెంకటేష్‌తో సాయిస్ఫూర్తి

కవిటి: జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో కవిటి మండలం బల్లిపుట్టుగకు చెందిన రైతు మార్పు వెంకటేష్ కుమార్తె మార్పు సాయిస్ఫూర్తి సత్తాచాటింది. రెండో విడత జరిగిన మెయిన్స్ ప్రవేశ పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించి తన ర్యాంకును మెరుగుపరుచుకుందని తల్లి మార్పు బిందుమాధవి వెల్లడించారు. ప్రస్తుతం సాయిస్ఫూర్తి 97.63 పర్సంటైల్‌ను సాధించింది. మంచి ఐఐటీ కళాశాలలో సీటు సంపాదించి భవిష్యత్‌లో సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు ఆమె పేర్కొంది.

'మత్స్యకార అభ్యర్థులకు పట్టం కట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న మత్స్యకార నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్రంలో మత్స్యకార సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నాయకులకు పార్టీలకు అతీతంగా మత్స్యకారులంతా పట్టం కట్టాలని బిలాయి మత్స్యకార సామాజిక సంస్థ పిలుపునిచ్చింది. ఈ మేరకు మత్స్యకార నాయకులతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పలాస నియోజకవర్గం నుంచి మత్స్యకార సామాజికవర్గానికి చెందిన సీదిరి అప్పలరాజును గెలిపించుకోవాల్సిన బాధ్యత మత్స్యకారులపై ఉందన్నారు. ఈ మేరకు గ్రామాల్లో పర్యటించి ఇంటింటా ప్రచారం చేపట్టాలన్నారు. మత్స్యకారుల ఐక్యతను ఎన్నికల సమయంలో చాటాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బర్రి జోగారావు, ప్రధాన కార్యదర్శి ఎరుపల్లి భాస్కరరావు, కోశాధికారి కంబాల పాపారావు, బిలాయి మత్స్యకార సామాజికవర్గ సమన్వయకర్త ఎం.బాబురావు, టి.రాజేంద్ర, కర్రి ఉమాశంకర్, వడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన విశ్వశాంతి యజ్ఞం



విశ్వశాంతి యజ్ఞంలో భక్త బృందం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని డొంకూరు మత్స్యకార గ్రామంలో గురువారం విశ్వశాంతి యజ్ఞం వైభవంగా ప్రారంభమైంది. దీనిలో భాగంగా హరేరామ–హరేకృష్ణ నామ సంకీర్తన భజనా బృందం 12 గంటల పాటు నిర్విరామంగా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి ఆలయ ప్రతిష్ట



పూజలందుకుంటున్న గోవిందామ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి



స్వామివారి దర్శనం చేసుకున్న మంత్రి సీదిరి తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎల్సీ గేట్ సమీపంలో ఉన్నటువంటి విరాట్ పోతులూరి గోవిందామ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కాశీబుగ్గ కంచి కామాక్షి స్వర్ణకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమంలో మధ్యాహ్నం 12 గంటలకు సుమారు ఐదువేల మందికి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులతో కలిసి విచ్చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పొట్నూరు కన్నాచారి, అండాలూరు కోటి, టీకే శ్రీను, భవిరి గోపాలకృష్ణ, కె.రమేష్, ఎల్.నాగరాజు, సంతోష్, రాజు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి: మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ కె.కొత్తూరు పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. మలేరియా వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే మలేరియా లక్షణాలు ఉన్న వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

క్లుప్తంగా

మంత్రి సీదిరితోనే అనంతగిరి అభివృద్ధి



బెండిగేటు కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రపుకొత్తూరు: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతోనే అనంతగిరి పంచాయతీ అభివృద్ధి చెందిందని వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్, మాజీ సర్పంచ్ మరడ భాస్కరరావు అన్నారు. పంచాయతీలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో బెండిగేటుకాలనీ, వెంకటాపురం తదితర గ్రామాల్లోని స్థానికులతో గురువారం సమావేశమయ్యారు. ఫ్యాను గుర్తుకు ఓటువేసి, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ శర్వాణ గీత తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు కొత్త, పాత పారసాంబ గ్రామదేవత పాలపోలమ్మ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలతో కలిసి పాల్గొన్న వార్డు కౌన్సిలర్ సర్వాన గీతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొంటారని తెలియజేశారు. అలాగే అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామదేవత ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

కమనీయం శ్రీరామ పట్టాభిషేకం



శ్రీరామ పట్టాభిషేక ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని రాజపురంలో వెలసిన కోనేటిలోని కోదండరాముని ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు గురువారం కన్నుల పండువగా జరిగింది. దీనిలో భాగంగా ఆలయ ప్రధానార్చకులు మోహన్ ఆచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం కమనీయంగా నిర్వహించారు. అంతకుముందు పెద్ద సంఖ్యలో భక్తులు నిత్యదర్శనాల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి

కాశీబుగ్గ: క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.వెంకటలక్ష్మి అన్నారు. కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల క్రీడల పోటీలను గురువారం ప్రారంభించారు. 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్, షార్ట్‌పుట్, లాంగ్ జంప్, క్రికెట్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 100మీ పరుగు పందెంలో బి.ఆదిత్య, ఎస్ గణపతి, డి.ఉదయ్‌కిరణ్ వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించారు. మహిళల షార్ట్‌పుట్‌లో జి.పూజ, వై.హేమలత, ఎస్.పావని వరుసగా స్వర్ణ, రజిత, కాంస్య బహుమతులను పొందారు. క్రికెట్‌లో జూనియర్ టీమ్ విన్నర్‌గా నిలిచింది. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డా.పి మధు, వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సీనియర్ నేత మృతి



నాగేశ్వరరావు(ఫైల్)

సోంపేట: ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా విధులు నిర్వహించిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆయిదం నాగేశ్వరరావు (64) గుండెపోటుతో హైదరాబాద్‌లో గురువారం మృతి చెందారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు, సోంపేట కళాశాల, ప్రభుత్వ జూనియర్ పాఠశాలను వేరు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఆయన మృతికి సోంపేట, కంచిలి విద్యాశాఖాధికారులు ఎస్.జోరాడు, ఎస్.శివరాంప్రసాద్, జిల్లా కార్యదర్శి చాణక్య, రాష్ట్ర కౌన్సిలర్ జి.రాజేష్ తదితరులు సంతాపం తెలిపారు.